# ఎలగందల్ టైమ్స్

సంపుటి: 02
సంచిక: 292

ప్రతి అక్షరం ప్రజల కోసం..


తెలుగు దినపత్రిక | కరీంనగర్ | శనివారం 26, ఏప్రిల్ 2025


## భూ సమస్యల సత్వర పరిష్కారానికే భూభారతి




3











# నేను ఎవరినీ?


### ప్లీజ్ నాకో పేరు పెట్టరూ..! నాలుగు దశాబ్దాలుగా గుర్తింపు కరువు

### కంటి ముందే ఉన్నా గూగుల్‌లో చిక్కని చిరునామా గుర్తింపు కోసం స్థానికుల పోరాటం

(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్) గూగుల్ లో సెర్చ్ చేసిన అడ్రస్ దొరకదు.. లైవ్ లొకేషన్ పెట్టిన గమ్యస్థానానికి చేరుకోలేరు.. ఏ ప్రాంతమని చెప్పుకోవాలో తెలియదు.. జిల్లాకేంద్రానికి ఆనుకొని ఉన్నా కూడా తమ ప్రాంతానికి నాలుగు దశాబ్దాలైనా పేరు లేకపోవడం ఆ ప్రాంత వాసులు జీర్ణించుకోవడం లేదు. అధికారుల చుట్టూ తిరుగుతూ అనేకమార్లు వినతి పత్రాలు ఇస్తున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. ఇది ఎక్కడో కాదు కరీంనగర్ -హైదరాబాద్ ప్రధాన రహదారిలో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కు ముఖద్వారంగా ఉన్న అలుగునూర్ పరిధిలోని 8వ డివిజన్ పరిధిలో కనీస చిరునామా, గుర్తింపు, పేరు లేని ఒక ప్రాంతం వింత పరిస్థితి.

2

ఓటర్ కార్డు, ఆధార్ కార్డులలో చిరునామా గందరగోళం.. ఇక్కడ భూములు కొనుక్కుంటే కేరాఫ్ అడ్రస్ విషయంలో గందరగోళం... ప్రభుత్వ ఏ సర్టిఫికెట్ అవసరం ఉన్నా తెలియజేసే అడ్రస్ విషయంలో గందరగోళం... పోస్టల్ , కొరియర్ అడ్రస్ విషయంలో గందరగోళం.. సరైన చిరునామా , గుర్తింపు అడ్రస్ లేని కారణంగా ఈ ప్రాంతం పూర్తిగా వెనుకబాటుకు, వివక్షకు గురైంది. దాదాపు 2000 పైచిలుకు జనాభా, 600 నివాస గృహాలు ఉన్న ఈ ప్రాంతంలో కనీసం రోడ్లు, డ్రైనేజీలు లేని పరిస్థితి ... తలాపున మానేరు డ్యామ్ ఉన్నా గుక్కెడు మంచినీళ్లు తాగలేని దుస్థితి. నాలుగు దశాబ్దాలుగా నగరంతో ముడిపడి ఉన్నా కూడా అనేక సమస్యలను ఎదుర్కొంటున్న ప్రాంత పరిస్థితిపై స్థానికులు తీవ్ర ఆవేదనకు లోనవుతున్నారు.




## తీగలగుట్టపల్లిలో క్యాండిల్ ర్యాలీ

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: తీగలగుట్టపల్లిలో కోదండ రామాలయ కమిటీ, ఉపాధ్యాయ సేవా సమితి, నిఫా, హిందూ సంఘాలు, మాజీ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తీగలగుట్టపల్లిలో మృతులకు సంతాపాన్ని తెలియజేసి, నివాళులర్పిస్తూ భారీ క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ కొలగని శ్రీనివాస్ మాట్లాడుతూ జమ్మూకాశ్మీర్లో ప్రజలు ప్రశాంతంగా ఊపిరి పీల్చుకుంటున్న తరుణంలో వహల్గాం ఘటన తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందన్నారు. కోదండ రామాలయ ఆలయ కమిటీ చైర్మన్ పాకాల రామ్ రెడ్డి, నిఫా రాష్ట్ర అధ్యక్షులు కే.యాదవ రాజు, శ్రీ కోదండ రామాలయం ఉపాధ్యాయ సేవాసమితి సభ్యులు కాణిగంటి రాజమౌళి, అంజయ్య, హేమ నాగరాజు, ఓప్పుల కరుణాకర్, సదానందం, తునికే అశోక రాజు, జెల్ల నరేందర్, భరత కుమారస్వామి, పోతు ప్రభాకర్, శ్రీనివాస్, రఘునందన్, రాజురెడ్డి, దుగ్యాల భూమరావు, యువకులు పాల్గొన్నారు.





## నగర పరిశుభ్రతకు చర్యలు తీసుకోవాలి

### కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** నగర పరిశుభ్రతను మరింత మెరుగుపరిచేలా పారిశుధ్య అధికారులు సిబ్బంది చర్యలు తీసుకోవాలని కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ అన్నారు. స్వచ్ఛ్ సర్వేక్షన్‌లో భాగంగా శుక్రవారం నగరంలోని 5,26,27 డివిజన్ పరిదిలో పర్యటించి పారిశుధ్య పనులను పరిశీలించారు. పారిశుధ్య కార్మికుల బయోమెట్రిక్, హాజరు రిజిస్టర్ ను తనిఖీ చేసి.. జవానులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. డివిజన్లలో జరుగుతున్న పారిశుధ్య పనుల పై ఆరా తీశారు. అనంతరం పారిశుధ్య జవానులకు పలు సలహాలు సూచనలు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. మరో వైపు నగరపాలక సంస్థ ద్వారా నిర్వహించే అన్నపూర్ణ 5 రూపాయల భోజనం ఏర్పాటు కు స్థల పరిశీలన చేశారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున సిబ్బంది తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ వేణు మాధవ్, జవానులు నరేందర్, సాయి తదితరులు పాల్గొన్నారు.



## ఉగ్రవాదాన్ని అంతమొందించాలి

### ఎంఐఎం నేత గులాం అహ్మద్ హుస్సేన్

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** జమ్మూ కాశ్మీర్ పహేల్గంలో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి అత్యంత అమానుష,హేయమైన చర్య అని దేశ ప్రజలు ఒక్కటిగా ఉగ్రవాదాన్ని ఎదుర్కొని టెర్రరిజాన్ని తుదముట్టించాలని, మత విభజనలు దేశానికి అత్యంత ప్రమాదకరమని, ఘటనపై లోతైన దర్యాప్తు జరపాలని, ఎంఐఎం పార్టీ కరీంనగర్ జిల్లా ఇన్చార్జ్, నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు. శుక్రవారం ఎంఐఎం పార్టీ అధినేత భారీశ్వర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు శుక్రవారం నమాజ్ కు నల్ల రిబ్బన్లను కట్టుకొని ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. మృతులకు నివాళులర్పించారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతి చెందిన వారందరి కోసం శుక్రవారం నమాజులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ మాట్లాడుతూ.. అనేకసార్లు ప్రధాని, హోం మంత్రి జమ్మూకాశ్మీర్లో ఉగ్రవాదం అంతమైందని అన్నారని, పెద్ద నోట్ల రద్దు సందర్భంగా కూడా నకిలీ నోట్లు టెర్రరిస్టులకు అందుబాటులో లేకుండా చేయాలనే నోట్లు రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. వారం రోజుల క్రితం నకిలీ నోట్లు చెలామణిలోకి వచ్చాయని ఆర్.బి.ఐ చెప్పిందన్నారు. ప్రకటనలకు ఆచరణకు పూర్తి విరుద్ధంగా ఉన్నాయన్నారు. జమ్మూ కాశ్మీర్లో బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్, కాశ్మీర్ పోలీస్, మిలటరీ,నిఘా వ్యవస్థలన్నీ కేంద్ర ప్రభుత్వ చేతుల్లో ఉన్నాయని భద్రత ఏర్పాట్లు ఎందుకు తగు రీతిలో చేయలేదన్నారు. కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు షాకిర్ నహ్ధి, షకిలొద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

# నేను ఎవరినీ?

- ప్లీజ్ నాకో పేరు పెట్టరూ..!
- నాలుగు దశాబ్దాలుగా గుర్తింపు కరువు
- కంటి ముందే ఉన్నా గూగుల్‌లో చిక్కని చిరునామా
- గుర్తింపు కోసం స్థానికుల పోరాటం

(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)

***గూగుల్ లో సెర్చ్ చేసిన అడ్రస్ దొరకదు.. లైవ్ లొకేషన్ పెట్టిన గమ్యస్థానానికి చేరుకోలేరు.. ఏ ప్రాంతమని చెప్పుకోవాలో తెలియదు.. జిల్లాకేంద్రానికి ఆనుకొని ఉన్నా కూడా తమ ప్రాంతానికి నాలుగు దశాబ్దాలైనా పేరు లేకపోవడం ఆ ప్రాంత వాసులు జీర్ణించుకోవడం లేదు. అధికారుల చుట్టూ తిరుగుతూ అనేకమార్లు వినతి పత్రాలు ఇస్తున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. ఇది ఎక్కడో కాదు కరీంనగర్ -హైదరాబాద్ ప్రధాన రహదారిలో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కు ముఖద్వారంగా ఉన్న అలుగునూర్ పరిధిలోని 8వ డివిజన్ పరిధిలో కనీస చిరునామా, గుర్తింపు, పేరు లేని ఒక ప్రాంతం వింత పరిస్థితి.***

ఓటర్ కార్డు, ఆధార్ కార్డులలో చిరునామా గందరగోళం.. ఇక్కడ భూములు కొనుక్కుంటే కేరాఫ్ అడ్రస్ విషయంలో గందరగోళం... ప్రభుత్వ ఏ సర్టిఫికెట్ అవసరం ఉన్నా తెలియజేసే అడ్రస్ విషయంలో గందరగోళం... పోస్టల్, కొరియర్ అడ్రస్ విషయంలో గందరగోళం.. సరైన చిరునామా , గుర్తింపు అడ్రస్ లేని కారణంగా ఈ ప్రాంతం పూర్తిగా వెనుకబాటుకు, వివక్షకు గురైంది. దాదాపు 2000 పైచిలుకు జనాభా, 600 నివాస గృహాలు ఉన్న ఈ ప్రాంతంలో కనీసం రోడ్లు, డ్రైనేజీలు లేని పరిస్థితి ... తలాపున మానేరు డ్యామ్ ఉన్నా గుక్కెడు మంచినీళ్లు తాగలేని దుస్థితి. నాలుగు దశాబ్దాలుగా నగరంతో ముడిపడి ఉన్నా కూడా అనేక సమస్యలను ఎదుర్కొంటున్న ప్రాంత పరిస్థితిపై స్థానికులు తీవ్ర ఆవేదనకు లోనవుతున్నారు.

### అలుగు వల్లే అలుగునూరుగా..

మానేరు డ్యాం పరివాహక ప్రాంతంలో అలుగు పుట్టిందని అలుగునూర్ నామకరణం చేశారు. ఏటేటా విస్తరించిన అల్గునూరులో కొత్త కొత్త వాడలు, ప్రాంతాలు పుడితే వాటికి నామకరణం చేశారు. అదే అలుగునూరులో ఉన్న ఆ ఒక్క ప్రాంతం మాత్రం ఎటువంటి గుర్తింపునకు నోచుకోలేదు. అలుగునూర్ కు మూడు కిలోమీటర్ల దూరంలో, శివారులో ఉండటమే ఇందుకు కారణమని తెలుస్తోంది. ప్రస్తుతం ఈ ప్రాంత లొకాలిటీని గుర్తించాలంటే ... ఎస్సారెస్పీ కార్యాలయాలు, టీచర్ ట్రైనింగ్ సెంటర్ (డైట్), మహిళా ప్రాంగణం, పెయింట్ అకౌంట్ ఆఫీస్, అల్గునూరు సబ్ స్టేషన్, మానకొండూరు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్, ఎల్ఎండి కాలనీకి దగ్గర, డ్యాం కింద చేపల అమ్మే ప్రాంతం, శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయ కమాన్, ఈనాడు ఆఫీసు దాటిన తర్వాత వచ్చే డ్యాం కాల్వ కింది ప్రాంతమని ఇన్ని అడ్రస్‌లు చెప్తే తప్ప ఆ కాలనీని గుర్తించడం కష్టమంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

### వెలిచాలచొరవతో ఇంటి స్థలాలు..

నాలుగు దశాబ్దాల క్రితం లోయర్ మానే డ్యాం ద్వారా జీవనోపాధి పొందుతున్న కొంతమంది మత్స్యకారులకు అప్పటి ఎమ్మెల్యే జగపతిరావు ఇంటి స్థలాల పట్టాలిచ్చి, అక్కడి ప్రాంతానికి కేశవనగర్ అని పేరు పెట్టారు. ఆ కేశవనగర్ పేరు వివాదాస్పదమైంది. ఆ పేరుతో పెట్టిన శిలాఫలకం ధ్వంసమైంది. ఆ కేశవ నగర్ ని ప్రస్తుతానికైతే ఫిషర్ మెన్ కాలనీ , చేపల కాలనీగా పిలుచుకుంటున్నారు. ఇక్కడే స్థానికంగా ఉంటూ జీవనోపాధి పొందుతున్న కొంతమంది తమిళులకు ప్రభుత్వ ఇళ్ల పట్టాలిస్తే అక్కడి ప్రజలు ఆ ఏరియాకు తమిళ కాలనీ ని అని పేరు పెట్టుకున్నారు. అదే ప్రాంతంలో కొత్తగా ప్లాట్ల వెంచర్లు వచ్చాయి. ఎస్సారెస్పీ విశ్రాంత ఉద్యోగులు, ఇతరత్రా ప్రజలు భూములు ప్లాట్లు కొనుగోలు చేయడం మొదలుపెట్టారు. దీంతో ఏరియా విస్తరించింది... వాడలు పెరిగాయి.

### అడ్డగోలుగా కాలనీకి పేర్లు..


మొదట్లో 'సంగం గడ్డ', చర్లపురం ఏరియా పేర్లతో పిలుచుకునేవారు. వాడలకు ఏదో ఒక పేరు ఉండాలనే ఆలోచనతో.. ఆయా ఏరియాల్లో వాడల్లో ఉండే ప్రజలు, కొంతమంది స్థానిక నాయకుల ఆలోచనలతో అడ్రస్సు ,చిరునామా గుర్తింపు కోసం వాడలకు పేర్లు పెట్టారు . అవే వినాయక నగర్, చేపల కాలనీ, కాకతీయ కాలనీ, ఆదర్శనగర్, తమిళకాలనీ, హుస్సేన్ నగర్, క్రిస్టియన్ కాలనీ, శ్రీ వెంకటేశ్వర కాలనీ... మొత్తంగా అలుగునూర్ లో ఆ ఒక్క ప్రాంతానికి మాత్రం సరైన కాలనీ పేరును గుర్తించలేకపోయారు. అంతర్గత వాడల్లో ఇన్ని పేర్లు ఉన్నా ఏ పేరుకు అధికారిక గుర్తింపు లేదు. కేవలం ఇక్కడి ప్రభుత్వ పాఠశాల కాకతీయ కాలనీ పేరు మీద ఉంటే, అదే పాఠశాల ప్రాంగణంలో ఉండే అంగన్వాడీ కేంద్రం అలుగునూరు -2 పేరుపై ఉంది. . ఇక్కడి ప్రాంతంలో శంకుస్థాపనలకు ఏ పేరు అవసరమైతే ఆ పేరు పెట్టుకుని మమ అనిపించారు. ఎక్కువ శాతం అలుగునూర్ పేరు మీదనే ప్రారంభోత్సవాలు కానిచ్చేశారు. ఇక్కడి ప్రజల సమస్యలు, ఇబ్బందుల కోసం ఏరియాలోని పేర్లను ఏ అధికారికి, ప్రజా ప్రతినిధులకు తెలియజేసినా ఈ పేర్లను కొత్తగా వింటున్నాము..!.. ఎప్పుడు వినలే..... అలుగునూరు కిందికి వస్తాయా..? అనడం పరిపాటిగా మారింది.


### అడ్రస్ కోసం గందరగోళం..

40 ఏళ్లుగా అలుగునూర్ ప్రాంతానికి శివారులో, మూడు కిలోమీటర్ల దూరంలో.. అనుబంధ ఏరియా కింద ఉన్న ఈ ప్రాంత అడ్రస్ నాటి నుంచి గందరగోళమే. ఈ ప్రాంతంలో ఉన్న పేర్లన్నీ ఆయా వాడ ప్రజలు గుర్తింపు కోసం పెట్టుకున్నవే .. నాడు అలుగునూర్ గ్రామానికి అనుబంధంగా , దూర ప్రాంతంలో ఉన్న ఏరియా పేరును పంపించాలని 20 ఏళ్ల కింద ఆనాటి ప్రభుత్వం వివరాలు అందించాలని కోరినా కూడా ఈ ప్రాంతానికి చోటు దక్కలేదు. కాలనీకి పేరు లేకపోవడమే ఇందుకు కారణమని స్థానికులు చెబుతున్నారు. ఏదో ఒక పేరు ఉండాలని వాడ ప్రజలంతా ఏకతాటికి పైకి వచ్చి మానేరు నగర్ అని పేరు పెట్టారు.

### ప్రత్యేక పంచాయతీ కోసం పోరాటం..

ఇన్నేళ్లుగా జరిగిన నష్టానికి నివారణగా ప్రత్యేక గ్రామం కింద గుర్తించి, మానేరు నగర్ ని ప్రత్యేక గ్రామపంచాయతీ చేయాలని డిమాండ్ మొదలైంది. అలుగునూర్ గ్రామపంచాయతీ నుండి మానేరు నగర్ పేరు తో కొత్త గ్రామపంచాయతీ కోసం తీర్మానం చేయించారు. గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు, ముఖ్యమంత్రి వరకు మానేరు నగర్ ను అధికారికంగా గుర్తించాలని, ప్రత్యేక గ్రామపంచాయతీ చేయాలని ఎంతో పోరాటం చేశారు. 40




ఏళ్లుగా ఎప్పుడూ లేని విధంగా కరీంనగర్ హైదరాబాద్ ప్రధాన రహదారిలో మానేరు నగర్ పేరుతో బోర్డులు కూడా పెట్టారు. దీంతో కొత్త గ్రామపంచాయతీ ఏర్పడుతుందని అందరూ ఆశించారు. రకరకాల పేర్ల అనంతరం మానేరు నగర్ పేరిట కొత్త గ్రామ పంచాయతీగా మారిందని అందరూ భావించి సంబరపడ్డారు.

### కార్పొరేషన్‌లో విలీనం..

అల్గునూరు నుంచి విడిపోయి మానేరునగర్ పంచాయతీగా మారడం ఖాయమని కాలనీ వాసులు పడుతున్న సంబరం మూన్నాళ్ళకే పరిమితమైంది. అలుగునూర్ గ్రామపంచాయతీ మొత్తాన్ని మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేశారు. కార్పొరేషన్ లో విలీనం కాగానే రోడ్డు మీద ఉన్న బోర్డులు...మానేరు నగర్ పేరు కూడా మాయమైపోయాయి. అయితే కరీంనగర్ హైదరాబాద్ ప్రధాన రహదారిలో కరీంనగర్ పట్టణానికి స్వాగతం చెప్పే మొదటి స్థానంలో ఉన్నందున తిరిగి ఏదో పేరు పెడతారని స్థానికులు ఆశించారు. కార్పొరేషన్ పరిధిలో విలీనం చేసి ఐదు సంవత్సరాలు అయినా ఇప్పటికీ ఆ ప్రాంతాన్ని అధికారికంగా గుర్తించడానికి ఎవరూ చొరవ చూపడం లేదు. మమ్మల్ని గుర్తించండి మహాప్రభో అని.. ప్రజా ప్రతినిధులు, అధికారులకు మొరపెట్టుకున్నా, వినతి పత్రాలు ఇచ్చిన స్పందన లేదు. కరీంనగర్లో అన్ని ప్రాంతాలకు శాశ్వత చిరునామాలు, బోర్డులు , రోడ్డు నంబర్లు పెడుతున్నారు. కరీంనగర్ కు ముఖద్వారంగా , గడప స్థానంలో ఉన్న ఈ ప్రాంతం కార్పొరేషన్ పరిధిలో ఉన్నా కూడా బల్దియా అధికారులు పట్టించుకోకపోవడం పట్ల స్థానికులు మండిపడుతున్నారు. ఇక్కడ సమస్యలు తీరాలంటే ముందు గుర్తింపు అవసరమని స్థానికుల వాదన. పేరు లేకనే 40 ఏళ్లుగా నష్టపోయామని వాపోతున్నారు. ఇకనైనా కాలనీకి నామకరణం చేసి తమ వింత పరిస్థితికి విముక్తి కల్పించాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజలు ఇన్నేళ్లు పెట్టుకున్న ఆయా కాలనీ పేర్లను అధికారికంగా ధృవీకరించి అలుగునూర్ -2 పేరుతోనైనా తమ ప్రాంతాన్ని గుర్తించేలా చర్యలు తీసుకోవాలని వారు వేడుకుంటున్నారు.

# భూ సమస్యల సత్వర పరిష్కారానికే భూభారతి

- రెండంచెల అప్పీలు వ్యవస్థతో రైతులకు మేలు
- ప్రతి గ్రామంలో నాలుగు రకాల రికార్డుల నిర్వహణ
- అందరికీ కనబడేలా భూముల వివరాలు
- అవగాహన సదస్సుల్లో కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** నిర్ణీత గడువులోగా రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకే రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టం తీసుకొచ్చినట్లు కలెక్టర్ పమేలా సత్పత్తి పేర్కొన్నారు. శుక్రవారం జమ్మికుంట మున్సిపల్ కార్యాలయం, ఇల్లందకుంట రైతు వేదికల్లో ఏర్పాటుచేసిన భూభారతి చట్టంపై అవగాహన సదస్సుల్లో కలెక్టర్ మాట్లాడారు. ధరణి చట్టంలో నిబంధనలు సరిగా లేకపోవడంతో తమ భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు రైతులు కోర్టుల చుట్టూ తిరిగే వారన్నారు. కేవలం కలెక్టర్‌కే బాధ్యతలు అప్పగించడంతో పని భారం పెరిగి దరఖాస్తులు పరిష్కరించలేకపోయామని అన్నారు. ధరణి చట్టంలో ఉన్న 33 మాడ్యూల్స్ లో తమ సమస్య ఏం మాడ్యూల్ లోకి వస్తుందో తెలియక.. ఎలా ఫిర్యాదు చేయాలో తెలియక రైతులు ఇబ్బంది పడేవారని పేర్కొన్నారు. భూభారతి చట్టంలో తహసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్ కు అధికారాలు ఇవ్వడంతో రైతుల సమస్యలు సులువుగా పరిష్కారం అవుతాయని వివరించారు. కొత్త చట్టంలో మనిషికి ఆధార్ మాదిరి భూమికి భూదార్ సంఖ్య కేటాయించినట్లు తెలిపారు. దీంతో భూ ఆక్రమణలకు అడ్డుకట్ట పడుతుందన్నారు. ధరణి చట్టంలో కబ్జాదారు కాలమ్  అనుభవదారు కాలమ్ పక్కన పెట్టడంతో సమస్యలు తలెత్తాయని.. భూభారతి చట్టంలో మాత్రం క్షేత్రస్థాయిలో సర్వే, విచారణ జరిపిన తర్వాతే భూమి రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయనున్నట్లు వివరించారు. ప్రతి గ్రామంలో నాలుగు రకాల రికార్డులను నిర్వహిస్తారని.. ఏటా జరిగే భూమార్పుల రిజిస్టర్, చెరువులు,  కుంటలు వంటి భూముల రిజిస్టర్, గ్రామ పహానీ, ప్రభుత్వ భూముల రిజిస్టర్ వంటి రికార్డులు నిర్వహిస్తారన్నారు. హుజురాబాద్ ఆర్డీఓ రమేష్ బాబు మాట్లాడుతూ.. భారతి చట్టంలో ఉన్న వివిధ సెక్షన్లను వివరించారు. ధరణి చట్టంలో తమ భూముల వివరాలను ఎవరికి కనిపించకుండా బ్లాక్ చేసే అధికారం రైతుకు ఉండేదని.. భూభారతి చట్టంలో బ్లాక్ చేసే అధికారం ఎత్తివేశారన్నారు. దీంతో రైతుల భూముల వివరాలు అందరికీ తెలుస్తాయని వివరించారు. మోకాపై వివాదాలు ఎత్తకుండా చట్టంలో పకడ్బందీ చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ఈ సదస్సుల్లో  ఇల్లందకుంట తహసీల్దార్ రాణి, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

---



## బీర్ల అయిలన్నకు మంత్రి పదవి ఇవ్వాలి

జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు కడారి అయిలన్న

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కరీంనగర్ జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు కడారి అయిలన్న కురుమ మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుతం తెలంగాణలో మంత్రివర్గ విస్తరణ ఉన్నందున బిసి సామాజిక వర్గం నుండి పశుసంవర్ధక శాఖ మంత్రిగా ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల అయిలన్నకు అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్టానాన్ని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. బీర్ల అయిలన్న సర్పంచ్ స్థాయి నుండి అంచలంచలిగా ప్రజా సేవకంకితమై ప్రజల ఆదరాభిమానాలు పొంది స్వతహాగా, స్వయం కృషితో ఎదిగిన నాయకుడన్నారు. కాంగ్రెస్ పార్టీకి గ్రామస్థాయి నుండి మండల స్థాయి, నియోజకవర్గంలోని ఆలేరు నియోజకవర్గం ప్రజల ఆదరాభిమానాలు అందుకని అత్యధిక మెజార్టీతో గెలిచిన కాంగ్రెస్ పార్టీ నిజాయితీ గల కార్యకర్త అన్నారు. ఎలాంటి రాజకీయ వారసత్వం లేకున్నా, సాధారణ మధ్యతరగతి కుటుంబం నుండి వచ్చి సేవ చేయాలనే ధృడసంకల్పముతో బీర్ల ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ పార్టీ క్రమ శిక్షణకు కట్టుబడి, కష్ట కాలంలో కూడ పార్టీకి మంచి పేరు తెచ్చిన నాయకుడన్నారు.

---

## ఉగ్రవాదాన్ని ఐక్యంగా అంతమొందించాలి

సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య




**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** జమ్మూ పహాల్గంలో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి అత్యంత అమానుష,హేయమైన చర్య అని దేశ ప్రజలు ఒక్కటిగా ఉగ్రవాదాన్ని ఎదుర్కొని టెర్రరిజాన్ని తుదముట్టించాలని, మత విభజనలు దేశానికి అత్యంత ప్రమాదకరమని, ఘటనపై లోతైన దర్యాప్తు జరపాలని సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.వీరయ్య అన్నారు. శుక్రవారం సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం ముకుంద లాల్ మిశ్రాభవన్లో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ వైఫల్యాల గురించి అఖిలపక్షం ప్రశ్నలకు రక్షణ మంత్రి లోపాలు జరిగింది నిజమేననే వార్తలు కూడా వచ్చాయన్నారు. అనేకసార్లు ప్రధాని, హోం మంత్రి జమ్మూకాశ్మీర్లో ఉగ్రవాదం అంతమైందని అన్నారని, పెద్ద నోట్ల రద్దు సందర్భంగా కూడా నకిలీ నోట్లు టెర్రరిస్టులకు అందుబాటులో లేకుండా చేయాలనే నోట్లు రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. వారం రోజుల క్రితం నకిలీ నోట్లు చెలామణిలోకి వచ్చాయని ఆర్.బి.ఐ చెప్పిందన్నారు. ప్రకటనలకు ఆచరణకు పూర్తి విరుద్ధంగా ఉన్నాయన్నారు. జమ్మూ కాశ్మీర్లో బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్, కాశ్మీర్ పోలీస్, మిలటరీ,నిఘా వ్యవస్థలన్నీ కేంద్ర ప్రభుత్వ చేతుల్లో ఉన్నాయని భద్రత ఏర్పాట్లు ఎందుకు తగు రీతిలో చేయలేదన్నారు. అనేక ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనన్నారు. వరి కొనుగోలు సెంటర్లలో కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సింగరేణిని కాపాడాలనే సోయి ఈ మూడు పార్టీలకు లేదన్నారు. సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గిట్ల ముకుంద రెడ్డి, గుడికందుల సత్యం, జి.బీమాసాహెబ్, జిల్లా కమిటీ సభ్యులు యు.శ్రీనివాస్, డి నరేష్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

---

## దత్తత తల్లిదండ్రులకు ఉత్తర్వులు అందజేత



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పరిధిలోని కరీంనగర్ శిశు గృహలో పెరుగుతున్న ఆరు నెలల శిశువును పూనేకు చెందిన దంపతులు రెండు నెలల క్రితం దత్తత తీసుకున్నారు. దత్తత తల్లిదండ్రులకు దత్తత ఉత్తర్వులను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలని అన్నారు. ఇందుకు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం భగత్ నగర్ కరీంనగర్ లో సంప్రదించాలన్నారు.

---



## ఇంటి నిర్మాణానికి ప్రభుత్వ బోరు నీరు

తీన్మార్ మల్లన్న టీం మండల అధ్యక్షులు అశోక్ గౌడ్

**చిగురుమామిడి, ఎలగందల్ టైమ్స్:** ఒకవైపు మండటెండలో భూగర్భ జలాలు అడుగంటి  త్రాగు నీరు కోసం జనాలు అల్లాడుతుంటే ఈ గ్రామం లో మాత్రం ప్రభుత్వం వారు ప్రజల కోసం ప్రజల అవసరాల కోసం నీరు అందించడానికి ఏర్పాటు చేసిన బోరు బావి నీటి కొందరు తమ ఇష్ట రాజ్యం అన్నట్టు వాడుకుంటున్నారు. అంతే కాకుండా సొంత ఇంటి గృహ నిర్మాణాలకు వినియోగించుకుంటున్న వైనం చిగురుమామిడి మండలం నవాబుపేట్ గ్రామంలో కనబడుతుంది. గ్రామంలోని బస్టాండ్ వాడలో దాదాపు 300 కుటుంబాలు నివసిస్తున్నాయి గ్రామపంచాయితీ మినరల్ వాటర్ కోసం గ్రామ పంచాయితీ వారు నీటి శుద్దీకరణ కోసం ఒక ప్రత్యేకమైన బోరు బావి ఏర్పాటు చేశారు. గ్రామంలో వున్న వారందరూ అదే వాటర్ ప్లాంట్ నీరు తాగుతున్నారు. ఇదిలా వుండగా గ్రామపంచాయతీ వారు ఏర్పాటు చేసిన బోరుకి ప్రత్యేకమైన కనెక్షన్లు పెట్టుకోని కొందరు ఏకంగా గృహ నిర్మాణాలు చేస్తున్నారు. ఒక వైపు గ్రామంలో వాడుకోడానికి నీరు లేక జనాలు ఇబ్బంది పడుతుంటే కొందరు మాత్రం ఇలా తమ సొంత  వాడకాలకు ప్రభుత్వ వనరులను ఉపయోగించడం ఏంటని తీన్మార్ మల్లన్న  టీం మండల అధ్యక్షులు బుర్ర అశోక్ గౌడ్ ఆరోపించారు. అనుమతి లేకుండా వాడుకుంటున్నారో వారికి కూడా నోటీసులు జారీ చేసి తగు చర్యలు తీసుకుంటామని వారు వివరణ ఇవ్వటం జరిగింది.

---



## రైతులకు సౌకర్యాలు కల్పించండి

కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు ఇబ్బందులు రాకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఇల్లందకుంట లో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా  సిబ్బందిని అడిగి కేంద్రానికి వచ్చిన ధాన్యం, సన్న రకాలు, కల్పిస్తున్న సౌకర్యాలు తెలుసుకున్నారు. అనంతరం ధాన్యంలో తేమశాతం స్వయంగా పరిశీలించారు. నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. తహసీల్దార్ రాణి, కేంద్ర ఇన్చార్జి అశోక్ తదితరులు ఉన్నారు.



## బిఆర్ఎస్ సభకు చీమలదండులా తరలివెళ్దాం

**భూక్యా తిరుపతి నాయక్**

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** చింతకుంట గ్రామ ముఖ్య కార్యకర్తల సమావేశం గ్రామ శాఖ అధ్యక్షులు పైడిపాల సతీష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి హాజరైన కొత్తపెల్లి మాజీ వైస్ ఎంపీపీ భూక్యా తిరుపతి నాయక్ మాట్లాడుతూ ప్రపంచంలోనే కనీవిని ఎరుగని రీతిలో మొట్టమొదటిసారి 12 లక్షల మందితో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్న పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని ఈ సభ చరిత్రలో నిలిచిపోతుందని ఈ సభకు చింతకుంట గ్రామం నుండి చీమలదండులా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం మండల అధ్యక్షులు గుర్రాల జయప్రకాశ్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రేణిగుంట రాజు మైనార్టీ విభాగం అధ్యక్షులు సయ్యద్ చాంద్ పాషా, బిఆర్ఎస్ నాయకులు కర్ణ కంటిస్వప్న గుబిరె సుజాత వరలక్ష్మి బిఆర్ఎస్ నాయకులుచిట్టిపల్లి నరేందర్ బెజ్జంకి సంపత్ భానతూ శ్రీకాంత్ మహేష్ గౌడ్ కమల్ గౌడ్ మణిదీప్ మల్లేశం రవి భాస్కర్ నాయక్ అమృత్ శంకర్ శశిధర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ ఆస్తుల సంరక్షణకే వక్ఫ్ సవరణ బిల్లు

**బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కృష్ణారెడ్డి**

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** ధార్మిక కార్యక్రమాలకు, సేవా కార్యక్రమాలకు దాతలు దానం చేసిన ఆస్తులను అన్యాక్రాంతం కాకుండా చూడడం, దాతల యొక్క ఉద్దేశం సక్రమంగా నెరవేరేలా వక్ఫ్ ఆస్తులను సంరక్షించేందుకే సవరణ బిల్లు 2025ను నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిందని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. బిజెపి మల్యాల మండల శాఖ అధ్యక్షుడు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బింగి వేణు కన్వీనర్‌గా మల్యాల పట్టణంలోని మున్నూరు కాపు సంఘం భవనంలో ఏర్పాటు చేసిన వక్ఫ్ సవరణ చట్టం మండల కార్యశాలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత ధనవంతమైన సంస్థగా ఉన్న భారతీయ వక్ఫ్ బోర్డ్ అధీనంలో దేశంలోని మెట్రో నగరాలు రాష్ట్ర రాజధానులు పెద్ద పట్టణాలు జిల్లాలలో 39 లక్షల ఎకరాల భూములు ఉంటే ఒక్కో ఎకరం నికి కనీసం 500 రూపాయల ఆదాయం కూడా రావడం లేదన్నారు. మజీద్ కమిటీలు, దర్గా కమిటీలు, ఈద్గా కమిటీలు వంటి వాటిలో ప్రభుత్వ జోక్యం ఉండదని వాటిని ముస్లిం పెద్దలు బేషుగ్గా నిర్వహించుకునేలా ప్రభుత్వ రక్షణ ఉంటుందని ఇట్టి విషయంలో ఎలాంటి అపోహలకు తావు లేదని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పొన్నం సాయి కుమార్ గౌడ్, సాయి కిరణ్, బొబ్బిలి వెంకటస్వామి యాదవ్, నులుగొండ సురేష్, కిల్లేటి రమేష్, కొడిదిల రాజయ్య, గడ్డం నడిపి మల్లేశం, రమ, కోన శ్రీనివాస్, పిల్లి రాజశేఖర్, మల్లేశం యాదవ్, గుండేటి గంగారం, కిషన్, నీలం రవి, తిరుపతి, సందీప్, మారుతి, ఆనందం, శ్రీధర్ గౌడ్, సంఘ శంకర్, గోవర్ధన్ రెడ్డి, చిన్న మల్లేశం, రాజకుమార్, అనంత రెడ్డి, జీవన్ రెడ్డి, రాజేశం, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రాపర్టీ అఫెండర్ అరెస్ట్






**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** వరుస దొంగతనాలకు పాల్పడిన నిందితుడు చివరకు కరీంనగర్ టూ టౌన్ పోలీసులకు చిక్కినట్లు సీపీ గౌస్ ఆలం తెలిపారు. వరుస దొంగతనాలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న ప్రాపర్టీ అఫెండర్‌ను కరీంనగర్ టూ టౌన్ పోలీసులు ఎట్టకేలకు అరెస్టు చేశారు. నిందితుడు వరంగల్ జిల్లా నర్సంపేట మండలం అశోక్ నగర్ కి చెందిన సూర రవి, వయస్సు 35 సంవత్సరాలు, వడ్డెర కులానికి చెందినవాడు. అతడు గతంలో కూడా అనేక దొంగతనాల కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు. గతంలో కరీంనగర్ పట్టణంలో పలు దొంగతనాలు చేయగా, టూ టౌన్ పోలీసులు అతడిని అరెస్టు చేసి జైలుకు పంపించారు. జైలు నుంచి విడుదలైన తర్వాత కూడా అతడి ప్రవర్తనలో మార్పు రాలేదు. భార్య అతడి ప్రవర్తనతో విసిగిపోయి పిల్లలతో సహా పుట్టింటికి వెళ్లిపోయింది. ఈ నెల 13వ తేదీన రాత్రి సప్తగిరి కాలనీలో ఒక ఇంటిలో చొరబడి నగదు, బంగారు ఆభరణాలు దొంగిలించాడు. అనంతరం వాటిని విజయవాడలో అమ్మేసి జల్సాలు చేశాడు. డబ్బులు అయిపోవడంతో కరీంనగర్‌లోని తన బావ ఇంట్లో దాచిన బంగారాన్ని అమ్మేందుకు మళ్లీ కరీంనగర్ వచ్చాడు. శుక్రవారం పద్మనగర్ చౌరస్తా వద్ద అనుమానాస్పదంగా తిరుగుతుండగా పోలీసులు అతడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద నుంచి రెండు బంగారు బిస్కెట్లు, కత్తిరించిన బంగారు కడ్డీలు స్వాధీనం చేసుకున్నారు. వీటి మొత్తం బరువు సుమారు 105 గ్రాములు ఉంటుందని పోలీసులు తెలిపారు. నిందితుడిని విచారించగా నేరం అంగీకరించాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడిని పట్టుకొనుటలో కృషి చేసిన ఎస్సై ఏ తిరుపతి హెడ్ కానిస్టేబుల్ సురేంద్రపాల్ సింగ్, పోలీస్ కానిస్టేబుళ్లు జి.రవీందర్ సాయి దీప్, అవినాష్, మల్లయ్య, సాయికిరణ్ లను కమీషనర్ ప్రత్యేకంగా అభినందించారు.

### బ్యాగులు దొంగిలిస్తున్న వ్యక్తి అరెస్ట్

కరీంనగర్ బస్టాండ్‌లో ప్రయాణికుల లగేజీ బ్యాగుల నుండి చోరీలు చేస్తున్న ఒక వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుండి 150 గ్రాముల బంగారు ఆభరణాలు మరియు 10 లక్షల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నామని కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం తెలిపారు. శుక్రవారం ఉదయం కమాన్ చౌరస్తా వద్ద కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్ తమ సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, అనుమానాస్పదంగా ముఖానికి మాస్క్ ధరించి తిరుగుతున్న చిగురుమామిడి మండలం నవాబ్‌పేట గ్రామానికి చెందిన కంది సంపత్ రెడ్డి (47)ని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో అతను బస్టాండ్‌లో రద్దీగా ఉన్న బస్సుల్లో ప్రయాణిస్తూ, లగేజ్ స్టాండ్ పై ఉన్న ప్రయాణికుల బ్యాగుల నుండి బంగారు నగలు, నగదును దొంగిలిస్తున్నట్లు అంగీకరించాడు. నిందితుడు గతంలో కూడా కరీంనగర్, అఫ్జల్‌గంజ్ పోలీస్ స్టేషన్లలో అరెస్ట్ అయి జైలుకు వెళ్ళి వచ్చాడని పోలీసులు తెలిపారు. సంపత్ రెడ్డి ఇటీవల ఫిబ్రవరి 24న కరీంనగర్ బస్టాండ్‌లో ఒక మహిళా బ్యాగ్ నుండి 47 గ్రాముల బంగారం, ఏప్రిల్ 8న గోదావరిఖని నుండి సికింద్రాబాద్ వెళ్లే బస్సులో ఒక వృద్ధుడి బ్యాగ్ నుండి 13 లక్షల రూపాయలు, ఫిబ్రవరి 14న హైదరాబాద్ వెళ్లే బస్సులో ఒక మహిళా బ్యాగ్ నుండి 16.5 తులాల బంగారు ఆభరణాలు దొంగిలించినట్లు ఒప్పుకున్నాడు. దొంగిలించిన సొత్తును దాచి ఉంచడానికి ప్రయత్నిస్తుండగా అతన్ని పట్టుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. పోలీసులు నిందితుడి నుండి స్వాధీనం చేసుకున్న నగదు మరియు ఆభరణాలను సీజ్ చేసి, అతన్ని కోర్టులో హాజరు పరచనున్నామని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీస్ కమీషనర్ తెలిపారు.



## వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహించాలి

**మాజీ మేయర్ రవీందర్ సింగ్**

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కరీంనగర్ నగర పరిధిలో వివిధ క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించాలని మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ కోరారు. శుక్రవారం నగర పాలక సంస్థ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందించారు. తాను మేయర్‌గా ఉన్న సమయంలో 2017లో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నగరంలోని బాలబాలికలు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకొని శారీరక పరిరక్షణతోపాటు వారిలో అంతర్గతంగా దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసుకునే అవకాశం ఉంటుందనే ఉద్దేశంతో ఉచిత వేసవి శిక్షణ శిబిరాలు ప్రారంభించామన్నారు. అదే స్ఫూర్తితో ప్రతి సంవత్సరం శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. పాల్గొన్న ప్రతి క్రీడాకారునికి ఉచితంగా గుడ్డు, పాలు బనానా న్యూట్రీషియస్ ఫుడ్ అందించడం జరిగిందని తెలిపారు. స్థానిక అంబేద్కర్ స్టేడియంలో స్మార్ట్ సిటీ పనుల కింద కొన్ని కోట్ల రూపాయలు వెచ్చించి క్రీడా మైదానాలు రూపొందించినా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించుటకు ఇంతవరకు ఎలాంటి చర్య తీసుకోకపోవడం విచారకరమని ఆవేదన చేశారు. అదే మాదిరిగా గత సంవత్సరంలో వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహించిన కోచులకు గౌరవ వేతనం కూడా అందించాలని కోరారు.



## ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ సీపీఐ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో కమాన్ చౌరస్తా వద్ద ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఉగ్రవాదుల దుర్మార్గపు చర్యల వల్ల అమాయక ప్రజలు,పర్యాటకులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని, ఉగ్రవాదులను కట్టడి చేయడంలో కేంద్ర ప్రభుత్వం వైఫల్యం చెందినదని సీపీఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మర్రి వెంకటస్వామి ఆరోపించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, టేకుమల్ల సమ్మయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, కిన్నెర మల్లవ్వ, పిట్టల సమ్మయ్య, బీర్ల పద్మ, కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, బ్రామండ్ల పెల్లి యుగేందర్, బోనగిరి మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

### అగ్ని ప్రమాదంలో పంట దగ్ధం

**చిగురుమామిడి, ఎలగందల్ టైమ్స్:** బొమ్మనపల్లి గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నాం జరిగిన అగ్ని ప్రమాదంలో దాదాపు 50వేల రూపాయల విలువచేసే వరి పంట దగ్ధమైనట్లు బాధిత కౌలురైతు పోతుల రమేష్ కుటుంబ సభ్యులు రోదిస్తూ తెలిపారు.ఈ సందర్భంగా రైతు రమేష్ మాట్లాడుతూ బొమ్మనపల్లి గ్రామానికి చెందిన సుకోషి రాజయ్య, రవీందర్ లకు చెందిన రెండున్నర ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని అప్పులు చేసి పంట సాగు చేశానని చెప్పారు.రాత్రనక పగలనక కష్టపడి సాగునీటిని పొదుపు చేస్తూ పంటను పండించానని,పంట కోసేందుకు హార్వెస్టర్ తో వెళ్ళగా అగ్నిప్రమాదానికి గురై పంట కాలిపోయిందని గుండెలు విలిసేలా రైతు రోదించారు. కోసేందుకు సిద్ధంగా ఉన్న 20గుంటల సీడ్ వరి,కోసి పక్కన పెట్టిన వరి కాలిపోయిందని తీవ్ర కన్నీరు మున్నీరుగా విలపించారు.

# వ్యవసాయ కళాశాల ఏర్పాటుకు స్థాపనకు స్థల పరిశీలన



**మానకొండూర్, ఎలగందల్ టైమ్స్:** మానకొండూర్ నియోజకవర్గం పరిధిలోని బెజ్జంకి మండలం గాగిల్లాపూర్ గ్రామంలో సాంఘిక సంక్షేమ గురుకుల వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేయతలపెట్టిన నేపథ్యంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనూ చౌదరి, సోషల్ వెల్ఫేర్ కార్యదర్శి అలుగు వర్షిని, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి శుక్రవారం ఆ గ్రామాన్ని సందర్శించి స్థల పరిశీలన చేశారు. కళాశాలకు కేటాయించిన స్థలం చుట్టూ తిరిగి ఎక్కడెక్కడా భవన నిర్మాణా లు చేపట్టాలో, ఎక్కడెక్కడ ఎలాంటి వసతులు కల్పించాలనే విషయమై చర్చించారు. ఈ సందర్భంగా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అధికారులతో మాట్లాడుతూ వ్యవసాయ కళాశాలకు పాలనాపరమైన అనుమ తులు లభించాయని, మే మాసంలో భూమి పూజ చేసేలా భవన నిర్మాణాల పనులు చేపట్టేందుకు వెంటనే టెండర్లు పిలిచి వెనువెంటనే ఆ ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు. అంతే కాకుండా నిర్దేశిత గడువులోగా భవన నిర్మాణాలు పూర్తిచేసేలా చూడాలన్నారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన సిద్దిపేట జిల్లా కలెక్టర్, బీసీ సంక్షేమశాఖ కార్యదర్శి కి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కృతజ్ఞతులు తెలిపారు. బెజ్జంకి మండలం గాగిల్లాపూర్‌లో వ్యవసాయ కళాశాల స్థాపనకు దాదాపు వంద ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం కేటాయించింది. ఇందు కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.100 కోట్లతో కళాశాల భవనాలు, భవన సముదాయాలు నిర్మాణా లు చేపట్టాలని లక్ష్యంగా నిర్దేశించుకోగా, భవన నిర్మాణాలకు తొలి విడతగా రూ.47 కోట్ల రూపాయలు మంజూరు చేయను న్నది. ఈ స్థల పరిశీలనలో బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, బెజ్జంకి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, ఎఎంసీ వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, పార్టీ నాయకులుచెప్యాల శ్రీనివాస్ గౌడ్, బైరి సంతోష్, నర్సయ్య, సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, బండారి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.




# రేషన్ కార్డుల వెరిఫికేషన్ వేగవంతం చేయాలి

## కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** రేషన్ కార్డుల వెరిఫికేషన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి అర్హులు, అనర్హుల జాబితాను అందించాలని కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ వార్డు ఆఫీసర్లను ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో శుక్రవారం వార్డు ఆఫీసర్లతో సమీక్షా సమావేశం జరిగింది. ప్రభుత్వం అందిస్తున్న నూతన రేషన్ కార్డుల జారీ, 5శాతం రిబెట్ ఆస్తి పన్నుల వసూళ్ళు, అండర్ అసెస్మెంట్ల రివైజ్డ్ తదితర అంశాలపై వార్డు ఆఫీసర్లతో కమీషనర్ సుదీర్ఘంగా చర్చించారు. వార్డు ఆఫీసర్ వారిగా రేషన్ కార్డు వెరిఫికేషన్‌పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు సలహాలు సూచనలు చేస్తూ వార్డు ఆఫీసర్లకు ఆదేశాలు జారీ చేశారు. వీలైనంత త్వరగా రేషన్ కార్డుల జారీ వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేసేలా వార్డు ఆఫీసర్లు చర్యలు తీస్కోవాలని సూచించారు. అండర్ అసెస్మెంట్లను గుర్తించి రివైజ్డ్ చేయాలని ఆదేశించారు. అన్ అసెస్మెంట్లు ఏమున్నా అసెస్ మెంట్ పరిధిలోకి తేవాలని కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమీషనర్లు స్వరూప రాణీ, ఖాధర్ మొహియుద్దీన్, సివిల్ సప్లై అధికారి నర్సింహారావు, రెవెన్యూ అధికారి శ్రీనివాస్, నగరపాలక సంస్థ ఆర్వో భూమానందం, ఆర్ఐలు, వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.



# పాకిస్తాన్ తీవ్రవాదుల దిష్టిబొమ్మ దహనం

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** ఉగ్రవాదుల పాశవిక దాడిని తీవ్రంగా ఖండిస్తూ మారుతి నగర్ చౌరస్తా వద్ద యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కొయ్యాడ వేణు ఆధ్వర్యంలో తీవ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమానికి డివిజన్ అధ్యక్షుడు దొంతి గోపి, కరీంనగర్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు కృపా సాగర్‌తోపాటు పలువురు నాయకులు హాజరయ్యారు. మృతిచెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహర్షి, శ్రీకాంత్, అక్షయ్, శ్రీవాస్తవ భాను, సాయి చరణ్, పవన్, నితిన్, గౌతం, తరుణ్, సాయి రెడ్డి, రాహుల్ లడ్డు, సిద్ధార్థ్, రాకేష్, సాయి, రాజేష్ సుబేధరి, వెంకటేష్, సాయిరాం, సాయికుమార్, డివిజన్ కు చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానం

**హుస్నాబాద్, ఎలగందల్ టైమ్స్:** ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షల్లో ప్రతిభ చాటిన మాటూరి హాస్య రూపను ఘనంగా సన్మానించిన హుస్నాబాద్ న్యూ ప్రెస్ క్లబ్ హుస్నాబాద్ పట్టణానికి చెందిన మాటూరి హాస్య రూప ఇంటర్ రెండవ సంవత్సరంలో విశిష్ట ప్రతిభను కనబరిచింది. కరీంనగర్‌లోని ఆల్ ఫోర్స్ జూనియర్ కాలేజీలో ఎంపీసీ విభాగంలో చదువుతున్న ఆమె 1000 మార్కుల్లో 973 మార్కులు సాధించి తన విద్యా సామర్థ్యాన్ని నిరూపించింది. నిరుపేద కుటుంబానికి చెందిన హాస్య రూప, మాటూరి గోపి మరియు శైలజ దంపతుల కుమార్తె. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని హుస్నాబాద్ న్యూ ప్రెస్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో ఆమెను ఘనంగా సన్మానించారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు బానోతు హన్మంత్ నాయక్ పాల్గొన్నారు.

## మాల జేఏసీ ఆధ్వర్యంలో

# కొవ్వొత్తులతో నివాళి

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** ఉగ్రవాదుల పాశవిక దాడిని తీవ్రంగా ఖండిస్తూ మాల జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహా వద్ద అమరులైన వారికి కొవ్వొత్తులతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వాగు మాట్లాడుతూ కాశ్మీర్లోని పహల్గాం లో తీవ్రవాదులు మతం పేరుతో పర్యాటకులపై జరిపిన పాశవిక దాడి దేశవ్యాప్తంగా ప్రతి ఒక్కరిని కలిచివేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మాల సంఘాల జేఏసీ చైర్మన్ బొగ్గుల మల్లేశం, మేడి అంజయ్య కాడ శంకర్, గంటల రేణుక, జింజిపల్లి వివేక్, మాల మాలతి, తిగుట్ల రమేష్ కుమార్, మద్దెల రాజేందర్, దాసరి సురేష్, యన్నమల్ల మంజుల, రాగుల శశికుమార్, తూం నారాయణ, బిట్ల ప్రవీణ్, సవాల అనిల్, కొత్తపెల్లి మల్లికార్జున్, బొగ్గుల రిషి, సౌడమల్ల సన్నీ, సమ్మిల్ల సుధాకర్, దికొండ పవన్, సంబోజు సుజాత, బూర రేణుక, ఎలుక ఆంజనేయులు, దామెర సత్యం, బొలుమల సదానందం, ఎడ్ల కిషోర్, దండి రవీందర్, కీర్తి రాకేష్, దారా చిట్టి బాబు పాల్గొన్నారు.








# Get enough sleep

*Get sufficient sleep. Quality sleep is as important to our health*
*Sleep is our body's repair mechanism.*

Helpline :
**9985 104 108**

FORTUNE
MEDCARE HOSPITAL
Ray of HOPE

Behind Civil Hospital, **Karimnagar**